## రాంగోపాల్‌వర్మపై కఠిన చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న దప్పురాజు

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 22,ప్రభాతవార్త:** స్త్రీ సమాజాన్ని అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన సినిమా డైరెక్టర్ రాంగోపాల్‌వర్మపై కఠిన చర్యలు తీసుకోవాలని బహుజనసేన రాష్ట్రకార్యవర్గ సభ్యులు దప్పు రాజు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ యూనివర్సిటి డిగ్రీ ప్రదానోత్సవంలో ఆయన చేసిన వ్యాఖ్యలు హహిళలను అవమాన పరిచే విధంగా ఉన్నాయని విమర్శించారు. మహిళల పట్ల ఆయన చేసిన ప్రసంగం సిగ్గుచేటని అన్నారు. వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలని, సినీపరిశ్రమ నుండి రాంగోపాల్‌వర్మను బహిష్కరించాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు కిషోర్ కుమార్,రామ్‌చెందర్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## విజయవంతంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

**కొండాపూర్ మార్చి 22,ప్రభాతవార్త:** కొండాపూర్ మండలం మల్కాపూర్‌లో నాలుగు రోజుల పాటు జరిగిన నియోజకవర్గంస్థాయి క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసాయి. పట్నం మాణిఖ్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో సంగారెడ్డి నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన 32జట్లు పాల్గొన్నాయి. పోటీలలో విజేతగా నిలిచిన జట్లకు ఫౌండేషన్ అధ్యక్షులు,జిల్లా సహకార కేంద్ర బ్యాంకు(డిసిసిబి) ఉమ్మడిజిల్లా ఉపాధ్యాక్షులు పట్నం మాణిఖ్యం బహుమతులను అందజేశారు. విజేత సంగారెడ్డి క్రికెట్ జట్టుకు ట్రోఫితో పాటు ఒకలక్షరుపాయలునగదు బహుమతి, రన్నర్‌గా నిలిచిన సదాశివపేట జట్టుకు ట్రోఫితో పాటు 50వేల నగదును అందజేశారు.కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియోషన్ అధ్యక్షులు ఎసి మోహన్, వైఎస్ఆర్‌పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి,బిసి సంఘం జాతీయ ఉపాధ్యాక్షులు బీరయ్య యాదవ్,మల్కాపూర్ సోసైటి అధ్యక్షులు పవన్‌కుమార్, నాయకులు ప్రేమానందం,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### డబుల్ ఇళ్లు రాని లబ్ధిదారులు

## ఆందోళన చెందొద్దు

### 70 గజాల స్థలం, 3 లక్షల పథకం వచ్చేలా చూస్తా

### ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, మార్చి 22 (ప్రభాతవార్త):**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఇండ్లు లేని నిరుపేదల కోసం ప్రభుత్వం నిర్మించిన 1100 డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమం అధికారులు లక్కీ డ్రా ద్వారా నిర్వహించడం జరిగిందని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని సిఎం మినీ క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అధికారులు పారదర్శకతతో లబ్ధిదారులను ఎంపిక చేశారని, మొత్తం 1550 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోగా 1100 మందికి లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. మిగతా 450 మందికి సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల దృష్టికి తీసుకెళ్లి 70 గజాల స్థలం, రూ.3 లక్షల పథకం వచ్చే విధంగా వారిని ఒప్పించి మెప్పించి తనవంతు కృషి చేస్తానన్నారు. లక్కీ డ్రాలో పేర్లు రాని లబ్ధిదారులు బెంగ పెట్టుకోవద్దని, వారికి కూడా ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. అలాగే గజ్వేల్ పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులన్నీ ఎన్నికలలోపు పూర్తి చేస్తామని, మల్లన్నసాగర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ఉన్న సమస్యలను కూడా త్వరగా పూర్తి చేస్తామని ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అధికారులు నిర్వహించిన డబుల్ బెడ్‌రూం లక్కీ డ్రాలో వెళ్ళిన లబ్ధిదారులకు సైతం తమ ఆధార్ కార్డు తీసుకొని ఏమైనా ఆస్తులు ఉన్నా, ఇళ్ళ స్థలాలు ఉన్నా, వ్యవసాయ భూములు ఉన్నా వారిని అనర్హులుగా ప్రకటిస్తామని, ఎవరైనా ఆస్తులు ఉన్నవారు ముందుగానే అధికారులకు అప్పగించాలన్నారు.

### రాజకీయ కుట్రతోనే

# ఎమ్మెల్సీపై ఈడి విచారణ

**-మోడిని వ్యతిరేకిస్తే ఐటి, ఈడి దాడులా**

**-దేశంలో ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టింది**

**ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, మార్చి 22 (ప్రభాతవార్త):** భారతదేశానికి నరేంద్రమోడి ఒరగబెట్టింది ఏమీలేదని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని సిఎం మినీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడి సర్కార్ సిబిఐ, ఈడిలతో దేశంలో అరాచకం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. మోడి సర్కార్ కెసిఆర్‌ను అప్రతిష్టపాలు చేయాలని కక్షగట్టి రాష్ట్రంలో ఉన్న మంత్రులపై, వ్యాపారవేత్తలపై ఐటి, ఈడి దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రధాని నరేంద్రమోడి వంద లక్షల కోట్ల అప్పుచేసి 29 రాష్ట్రాలకు చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. గ్రామీణాభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని, దేశానికి తెలంగాణ రాష్ట్రం మోడల్‌గా తయారైందన్నారు. ఇది చూసి ఓర్వలేక మోడి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై రాజకీయ కుట్రలో భాగంగా ఆధారాలు లేకుండా నిరాధారంగా ఈడి నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. కవితకు లిక్కర్ స్కాంతో ఎలాంటి సంబంధం లేదని, ఈడి నోటీసులతో విచారణ చేసిన అధికారులు ఎలాంటి ఆధారాలు లేకుండా నిరాధారాలతో విచారించినా ఎమ్మెల్సీ కవిత నిర్దోషిగా ఉన్నారన్నారు. నరేంద్రమోడి సర్కార్ కెసిఆర్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేందుకు ఎమ్మెల్సీ కవితపై ఈడి విచారణ పేరిట వేధించడం సరైంది కాదన్నారు. ఎమ్మెల్సీ కవిత అడిగిన ప్రశ్నలకు ఈడి అధికారుల వద్ద సమాధానాలు లేవన్నారు. దేశంలో వంద లక్ష కోట్ల అప్పు చేసిన నరేంద్రమోడికి రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

మోడి అసమర్థత పాలనను, అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే ప్రతిపక్ష నేతలపై ఈడి, ఐటి దాడులు చేస్తున్నారని, ప్రభుత్వ ఆస్తులు అయిన ఎయిర్ ఇండియా, ఎల్ఐసి, డిఆర్‌డిఎ, బిహెచ్‌ఈఎల్ లాంటి పెద్ద కంపెనీలు అంగట్లో అమ్మకానికి పెట్టారన్నారు. దేశంలో గుజరాత్ మాఫియా స్మగ్లర్స్‌గా తయారైందని తెలిపారు. యావత్ దేశ ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని కోరు కుంటున్నారని, రాష్ట్రంలో అమలు చేస్తున్న అనేక రకాల సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత కరెంటు, కెసిఆర్ కిట్, కల్యాణలక్ష్మి, వితంతు, వికలాంగ పెన్షన్లు లాంటి పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్తున్నా రన్నారు. ఎన్ని రాజకీయ కుట్రలు చేసినా భయపడేది, సహించేది లేదని, తెలంగాణ గడ్డ ఉద్యమాలకు అడ్డాగా ఉందని అన్నారు. ఎన్నికుల్లు కుతంత్రాలు చేసినా మోడికి భయప డేదిలేదని హెచ్చరించారు.

## ఏడుపాయల అర్చకులు పార్థివ శర్మకు ఉగాది పురస్కారం



ఏడుపాయల అర్చకులు పార్థివ శర్మకు ఉగాది పురస్కారం అందిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, మార్చి 22, ప్రభాతవార్త:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ అర్చకులు పార్థివ శర్మ ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. హైద్రాబాద్‌లోని రవీంద్ర భారతీలో శుభకృత్ నామ సంవత్సరం పర్వదిన మైన ఉగాది పండగ రోజున బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆర్చకులు పుర ష్కారాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అర్చకులు పార్థివ శర్మకు శాలువాతో సత్కరించి ఉగాది పురష్కారాన్ని అందచేశారు. ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, ఆలయ ఇఓ సార శ్రీనివాస్‌లు అర్చకులు పార్థివ శర్మను అభినందించారు.

## మండలంలో ఘనంగా ఉగాది పండగ



నార్సింగిలో బండ్లు తిరుగుతున్న దృశ్యం

**పాపన్నపేట, మార్చి 22, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటతో పాటు ఆయా గ్రామాల్లో పర్వదినాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలు నూతన వస్త్రాలను ధరించి ఆలయాలకు చేరుకుని దైవదర్శనం చేసుకున్నారు. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో సాయంత్రం వేళలో పురోహితులు, పండితులు పంచాగ శ్రవనాన్ని వినిపించారు. ఆలయాల్లో పచ్చడను అందచేశారు. మండలంలోని కొత్తపల్లి, నార్సింగి, బాచారం, ముద్దాపూర్, రామతీర్థం తదితర గ్రామాల్లో జాతర ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. నార్సింగి గ్రామం లో బండ్ల ఊరేగింపు కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది.

## రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద సిసి రోడ్డు ప్రారంభం

**కౌడిపల్లి, మార్చి, 22 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కౌడిపల్లి ఎమ్మెల్యే సుందర్‌గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయం అభివృద్ధిలో భాగంగా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి రూ.10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రహరీగోడ గాని సిసి రోడ్డు గాని అదనంగా మరో 30 లక్షల రూపాలయల నిధులను మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నూతన శోభకృతి నామ సంవత్సరం కౌడిపల్లి మండలానికి కలిసొచ్చినందున గ్రామ మండల ప్రజలందరూ విరాజిల్లాలని ఎల్లమ్మతల్లిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న గ్రామ దేవతలకు నూతన ఆలయాలను నిర్మించి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్లురెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్‌గుప్తా, చిలుముల నరసింహారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు సారా రామగౌడ్ టిఆర్ఎస్‌యూత అధ్యక్షుడు చంద్రం కృష్ణగౌడ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే

## శ్రీకేతకిలో ఘనంగా పంచాంగ పఠనం



శ్రీ కేతకిలో పంచాంగ పఠనంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**ఝరాసంగం, మార్చి 22, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా భక్తులచే నిత్య పూజలందుకుంటున్న మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో తెలుగు నూతన సంవత్సరం ఉగాది (శోభకృత్ నామ సంవ త్సరం) పండగను పురష్కరించుకుని ఆలయ ఆలరణలో పంచాంగ పఠనం నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావును ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా ఎమ్మెల్యే అమృత గుండంలో పాదప్రక్షాళన చేసుకుని ఆలయ జంగములు మం త్రాలు వల్లిస్తుండగా ఆలయ గర్భగుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పంచాంగ పఠనంలో పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ నీల వెంక టేశం, మాజీ ఎంపిపి అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్‌రావు పాటిల్, ఆలయ అర్చకులు బసయ్యస్వామి, హరికిషన్ జోషి, శివప్రసాద్, దిలీప్ కుమార్ జోషి, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు పాటిల్, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు జగదీశ్వర్, సర్పంచ్‌లు బస్వరాజ్ పాటిల్, కిషన్ నాయక్, శ్రీనివా స్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు విజేందర్‌రెడ్డి, రాజుఉ, లక్ష్మి, పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఏజాజ్ బాబా, రాజు, మాజీ సర్పంచ్ వెంకటేశం, నాయకులు చింతల ఘట్ శివరాజ్, పాండు, వెంకట్‌రెడ్డి, రమేశ్ పాటిల్, విష్ణు, ప్రవీణ్‌పాటిల్, నగేష్, శివ శంకర్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



బండ్ల ఊరేగింపు దృశ్యం

## ఘనంగా ఉగాది వేడుకలు

**పెద్దశంకరంపేట, మార్చి22 ప్రభాతవార్త:**

పెద్దశంకరంపేట మండలంలో బుధవారం ప్రజలు ఘనంగా ఉగాది పండుగ వేడుకలు జరుపుకున్నారు. ఉదయమే ఆలయాల్లో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛరణలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం పట్టణంలోని రామాలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉగాది పర్వ దినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని దుర్గా భవని మందిరం వద్ద జాతర ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎడ్ల బండ్లను వివిధ రకాల పూలతో, చీరలతో అందంగా అలకంరించి దుర్గా భవాని మందిరం, కొండల రాయుని గుడి, పోచమ్మ దేవాలయం చుట్టూ ప్రదిక్షిణ లు నిర్వహించారు. భాజా భజంత్రులతో బండ్ల ఊరేగింపు నిర్వహించగా యువత నృత్యాలు చేస్తూ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచి సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళీ పంతులు, రామాలయ కమిటీ చైర్మన్ కనకరాజు, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, గ్రామ పెద్దలు ఆర్ఎన్. సంతోష్‌కుమార్, దాదిగారి గంగాధర్, రాగం సిద్దేశ్వర్, శ్రీనివాస్, గంగారెడ్డి, కందుకూరి నర్సింలు, గజవాడ రాఘవులు, సర్వేశ్వర్, కందుకూరి రవీందర్, మల్లేశం, పడాల రవిలతో పాటు అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో సైతం పంచాంగ శ్రవణం, బండ్ల ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్ఐ బాలరాజు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు చేపట్టారు.

## చౌటకూరులో ప్రారంభమైన జాతర ఉత్సవాలు

**ఊరేగింపుతో ఆలయానికి ధ్వజ స్తంభం**

**ఆలయంలో ఉగాది పంచాంగ శ్రావణం**

**చౌటకూరు, మార్చి 22, ప్రభాతవార్త:** తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకుని మండల కేంద్ర మైన చౌటకూరులో శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. గ్రామంలో నుంచి ఆలయం వరకు ధ్వజం స్తంభాన్ని(జండా)ను గ్రామస్థులు ఊరేగింపుగా భజనలు చేస్తూ తీసుకువచ్చి ఆలయ పరిసరా ల్లో ధ్వజారోహణం చేశారు. ఆలయంలో స్వామి వారికి అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకుని ఆలయ ఆవరణలో మధ్యాహ్నం పంచాంగ శ్రావణం చేశారు. జాతర ఉత్సవాలను పురష్కరించుకుని బండ్లు తిప్పడం కార్య క్రమాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించారు. రాత్రికి స్వామి వారికి రథోత్సవ కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు జాతర ఉత్సవ నిర్వాహకులు పేర్కొన్నారు. జాతర ఉత్సవాలకు గ్రామ స్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో చేరు కుని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయా నికి చేరుకున్న భక్తులకు ఆలయ అర్చకు లు తీర్థా సుబ్రహ్మణ్యం ఆశీర్వచాలను చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు.



ధ్వజ స్తంభాన్ని ఆలయానికి ఊరేగింపుగా తీసుకువస్తున్న గ్రామస్థుల దృశ్యం



ఆలయంలో పంచాగ శ్రావణ వినిపిస్తున్న సుబ్రహ్మణ్యం పంతులు

## కోమటిచెరువు నెక్లెస్ రోడ్డులో పంచాంగ పఠనం



పంచాంగ శ్రవణంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, మున్సిపల్ చైర్మన్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లా కేంద్రంలోని కోమటిచెరువు నెక్లెస్ రోడ్డుపై శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా పురపాలక సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు, మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం బాలముకుంద శర్మ పంచాంగ పఠనం గావించారు. పట్టణంలోని ప్రజలు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ రాశి ఫలాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గుండ్ల యోగి, సాయి, టిఆర్ఎస్ నాయకులు సాకి అనంద్, గుడాల శ్రీకాంత్‌గౌడ్, పయ్యావుల ఎల్లం యాదవ్, గౌటే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చాకరిమెట్ల ఆంజనేయ స్వామికి ఎమ్మెల్యే పూజలు



చారిమెట్లలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**శివ్వంపేట, మార్చి22 ప్రభాతవార్త:**

ఉమ్మడి మెదక్ జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్కుల గ్రామ పంచాయితీ పరిధిలో గల చాకరిమెట్లలో వెలసిన శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని బుధవారం ఉదయం ఉగాది పర్వదినాన్ని పురస్క రించుకొని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి సందర్శించడం జరిగింది. దేవస్థా నం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, ఈవో సార శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి జరిపిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఇదిలా ఉండగా చాకరిమెట్ల దేవస్థానం ప్రక్కనే నూతనంగా నిర్మించిన సీతా రామచంద్ర స్వామి దేవాలయం విశేషాలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. సీతా రామచంద్రుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తప్పకుండా పాల్గొంటానని మదన్‌రెడ్డి అన్నారు. ఆయన వెంట శివ్వంపేట పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పైడి శ్రీధర్‌గుప్త, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, కోశాధికారి గంగాధర్, ప్రధాన అర్చకులు దేవదత్తు శర్మ, వామనశర్మ, అర్చకులు ప్రభురాజశర్మ, శ్రీవత్సవశర్మ, దేవిశ్రీ శర్మ, సిబ్బంది రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**బర్మ స్వామి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునితా లక్ష్మారెడ్డి**

శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామ పంచాయితీ పరిధిలో గల బర్మ స్వామి జాతర ఉత్సవాలు జరుగుతున్నాయి. బుధవారం జరిగిన రథం ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, శివ్వంపేట ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, సర్పంచి పెద్దపులి రవి, మండల పార్టీ కోశాధికారి బండారి గంగాధర్, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాచగిరిలో ఘనంగా శతఘటాభిషేకం

**వర్గల్, మార్చి 22 (ప్రభాతవార్త):**

వర్గల్ మండల పరిధిలోని నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మాస్వామి క్షేత్రంలో జరుగుతున్న నవాహ్నిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శతఘటాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 కలశములతో విశేష అభిషేకం చేశారు. ఉగాది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి కట్ట సుధాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా బుధవారం సాయంత్రం ఆలయంలో అర్చకులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి హాజరుకాగా ఆయనను ఆలయ అర్చకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎంపిపి జాలిగామ లతా రమేష్‌గౌడ్, ఎంపి టిసి జాలిగామ వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



నాచగిరి క్షేత్రంలో శతఘటాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం



ప్రతాప్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ అర్చకులు

## విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలి



పార్కులో ఆట వస్తువులను ప్రారంభిస్తున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త భాస్కర్‌గౌడ్

**కీసర, మార్చి22, ప్రభాతవార్త:**
విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త భాస్కర్‌గౌడ్ అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ 5వ వార్డు కేఎస్ఆర్, అరుంధతి కాలనీలలో కామన్ పార్కులో చిన్న పిల్లల ఆట వస్తువులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పార్కుల అభివృద్ధికి అనేక నిధులను కేటాయిస్తుందని తెలిపారు. పార్కులో ఆట వస్తువులను ఇప్పించిన సవిత్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్ది పాండుగౌడ్, రాజు ముదిరాజు, నాగేశ్వర్‌రెడ్డి, సంజీవ, శివరెడ్డి, పవన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించిన కల్మూరి రాములు



రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న రాములు

**బోడుప్పల్, మార్చి 22 (ప్రభాతవార్త):**
గత నాలుగు సంవత్సరాలుగా మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల రెవిన్యూ బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్‌లో 350 ఎకరాలలో ఎలాంటి క్రయ విక్రయాలు జరుగకుండా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన విషయం తెలిసిందే. దీంతో వక్ఫ్‌బోర్డు భూ బాధితులు అనేక రోజులుగా వివిధ రూపాలలో ఆందోళన చేపట్టారు. వక్ఫ్‌బోర్డు భూ భాదితులు సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరుతూ స్థానిక మల్కాజిగిరి ఎంపి రేవంత్‌రెడ్డికి బోడుప్పల్ కాలనీల ఎసంక్షేమ సంఘాలసమాఖ్య తరపున చీఫ్ అడ్వయిజర్ కల్మూరి రాములు వినతిపత్రం సమర్పించారు. పేద, మధ్య తరగతి ప్రజల సమస్యను దృష్టిలో పెట్టుకొని సిఎం కేసీఆర్, ఇతర అధికారులుకు లేఖ రాయనున్నట్లు ఎంపి తెలిపారు.

## సేవా దృక్పథంను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి

-జడ్పిటీసీ, ఉప్పల ట్రస్టు చైర్మన్ వెంకటేశ్‌గుప్త



గిరజనులతో జడ్పిటీసీ ఉప్పల వెంకటేశ్‌గుప్త

**ఆమనగల్లు, మార్చి22, ప్రభాతవార్త:**
స్వార్థ చింతన లేకుండా స్వచ్ఛంధ సంస్థలు సమాజానికీ తోడ్పాటునందిస్తే పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని తలకొండపల్లి జడ్పిటీసీ, ఉప్పల ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక చైర్మన్ ఉప్పల వెంకటేశ్‌గుప్త అన్నారు. స్వచ్ఛంధ సంస్థలతోపాటు ప్రతిఒక్కరిలో సేవా దృక్పథ పంథాను అలవర్చుకున్నప్పుడే సమాజంలో మార్పు వేగవంతంగా ఆశించవచ్చని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని పెంటతండా గ్రామంలో బుధవారం ఉప్పల వెంకటేశ్‌గుప్త పర్యటించారు. ఉప్పల ఛారిటబుల్ ట్రస్టు సహకారంతో గ్రామంలోని తుల్జభవాని దేవాలయ అభివృద్ధి నిర్మాణపనులు, గోపురం నిర్మాణానికి చైర్మన్ హామి ఇచ్చారు. గ్రామస్థుల ఆహ్వానం మేరకు వెంకటేశ్‌గుప్త పెంటతండాకు విచ్చేసి అమ్మవారికి జరిగిన పూజలలో పాల్గొన్నారు. ఉప్పల వెంకటేశ్‌గుప్తకు గిరిజనులు దప్పువాయిద్యాలు, నృత్యాలతో తమ గిరిజన సంప్రదాయ పద్దతిలో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ అభివృద్ధితోపాటు గ్రామంలో శిథిల నివాసంలో ఉన్న నాల్గు కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇస్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో గోపాల్‌నాయక్, జటావత్ శంకర్, త్రిమూర్తులు, పర్వతాలు, వెంకట్‌రెడ్డి, వర్మనాయక్, ఎగంసియనాయక్, ఉరేటి మల్లేశ్, ఉరేటి క్రిష్ణ, రాజు, గుత్తి శివలింగం, కంది మోహన్‌రెడ్డి, ముత్యంరెడ్డి, రాజునాయక్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడకు అండగా ఉంటా : మాజీ సర్పంచ్ పెంటయ్య



పరిగి మండలం మాదారంలో రవి కుటుంబీకులకు ఆర్థికసాయం అందజేస్తున్న పెంటయ్య తదితరులు

**పూడూరు, మార్చి 22, ప్రభాతవార్త :**
అండగా ఉంటా అధైర్య పడకుండా ఉండాలని పూడూరు మండలం, తిర్మలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రాకంచెర్ల పెంటయ్య భరోసా ఇచ్చారు. పరిగి మండలం పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన రవి అనే వ్యక్తి గత రెండు నెలలకింద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై చికిత్స పొందుతున్నాడు. దీంతో బాదితుడి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న పెంటయ్య బుధవారం రవిని పరామర్శించి, అతడి కుటుంబ సభ్యులకు రూ.10వేల నగదు ఆర్థిక సాయంతో పాటు రెండు నెలలకు సరిపడ నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాదితుడి కుటుంబానికి అండగా ఉంటామని అధైర్య పడకూడదని బరోసా ఇంచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు, పూడూరు, పరిగి మండలాలకు చెందిన నాయకులు, తదితరులు ఉన్నారు.

## నేడు పరిగిలో నిర్వహించే భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సభను జయప్రదం చేయండి

**పూడూరు, మార్చి 22, ప్రభాతవార్త :**
భారత స్వాతంత్ర్యంకోసం అసువులు బాసిన భగత్‌సింగ్, రాజ్‌గురు. సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సభను జయప్రదం చేయాలని పూడూరు మండల సమాచార హక్కుచట్టం కన్వీనర్ దేవనోనిగూడ వెంకటయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశంకోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయని ఈ ముగ్గురు మహనీయుల 92వ వర్ధంతిని పురస్కరిచుకొని పరిగి పట్టణంలోని, కెఎన్ఆర్ గార్డెన్‌లో ఈ నెల 23వ తేదీ గురువారం (నేడు) మధ్యాహ్నం ఒంటిగంటకు నిర్వహించే ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీలు, విద్యార్థి, ఉద్యోగ, ఉపాధ్యాయ, యువజన, మహిళా, కార్మిక, కర్షక, కుల సంఘాలు, తదితరులు భారీసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మమల్ని ఆదుకునేవారు లేరా...?

-పేరుకు సంజీవని ప్రకృతి ఆశ్రమం, వైద్యం
-అర్ధరాత్రి అయితే వ్యర్థాలతో దుర్గంధం
-అల్లాడుతున్న నజీబ్‌నగర్ గ్రామస్థులు...
అస్వస్థతకు గురౌతున్న చిన్న పిల్లలు
-సర్పంచ్, సెక్రెటరీ దృష్టికి వెళ్లిన
ప్రయోజనం లేదు : గ్రామస్తులు




సంజీవని ప్రకృతి ఆశ్రమం



ఆర్ధారాత్రి సమయంలో వ్యర్థాలను కాల్చుతున్న దృశ్యం

**మొయినాబాద్, మార్చ్ 22, ప్రభాతవార్త :**
మమల్ని ఆదుకోనేవారు లేరా, అధికారులు, పంచాయితీలు, ప్రజల కోసం కాదా ! మేము మనుషులా కనిపించడం లేదా ప్రకృతి వైద్యశాల పేరుతో ఆర్ధరాత్రి వేల వ్యర్థపదార్థాలను కాల్చుతు, పర్యావరణానికి, తుంగలో తోక్కి మా నోదటి పై మరణశాసనం రాస్తున్నా మృతసంజీవని ప్రకృతి ఆశ్రమం వైద్యంతో చెలామని అవుతున్న ఆయుర్వేదిక ఆసుపత్రి పై చర్యలు తీసుకోరా? ఏవరు పట్టించుకోవడం లేదంటు నజీభ్‌నగర్ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొయినాబాద్ మండలంలోని కాశీంబౌలి గ్రామ పంచాయితి అనుబంధ గ్రామమైన నజీబ్‌నగర్ గ్రామ రెవెన్యూలో గల ప్రకృతి వైద్యశాల పేరుతో అమ్డాపూర్ గ్రామ రోడ్డుకు ఉన్న ఆసుపత్రితో మాకు ప్రమాదం పోంచి ఉందని, నిత్యం మా నోదటి పై మరణశాసం రాస్తున్నారంటు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఆయుర్వేద ఆసుపత్రికి వందల్లో పెషేంట్లు వస్తుంటారు, ఆసలు ఆసుపత్రిలో ప్రకృతి వైద్యం చేస్తున్నారా, ఇంకా ఏమైనా చేస్తున్నారా అధికారులు వచ్చి చూడాలని అంటున్నారు. మా ఊరికి అనుకోని ఉన్న ఆసుపత్రిలో అర్ధరాత్రి 12 నుండి 1 గంటల సమయం అయితే చాలు నిత్యం ఏవో తెలియని వ్యర్థ పదార్థాలను కాల్చుతు ఉన్నారు. దానితో గ్రామమంతా పోగతో కమ్ముకోని రాత్రులు మాకు నిద్రలు లేకుండా చేస్తున్నారని, మా చిన్న, చిన్న పిల్లలు అనారోగ్య పాలవుతున్నారన్నారు. చిన్న పిల్లలకు ఆ పోగ కమ్ముకోవడంతో వాంతులు, విరేచనాలు అవుతు అనారోగ్యం భారిన పడుతున్నారన్నారని తెలిపారు. ఎన్నో మార్లు కాశీంబౌలి గ్రామ పంచాయితి కార్యదర్శికి, సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా పెడచెవున్న పెడుతున్నారని, మా ప్రాణాలంటే ఇటు నాయకులకు, అటు అధికారులకు లెక్క చేయకపోవడం మమల్ని ఇంకా వేదనకు గురిచేస్తుందని అంటున్నారు. మొదట ఆయుర్వేద పేరుతో గుడిసెలతో ప్రారంభించి, ఇష్టాను సారంగా అక్రమంగా ఆకాశాన్ని తాకుతున్నట్లు నిర్మాణాలు చేపడుతున్నారని, పంచాయితికి తెలిసినా, కళ్లుముసుకున్నారని, పత్రికల్లో అక్రమనిర్మాణాలు అంటు కథనాలు రాసినా మొయినాబాద్ మండల పంచాయితి, సంబంధిత అధికారులు మాత్రం అక్కడ కనీసం తోంగి చూడకపోవడం మమల్ని ఆచర్యానికి గూరిచేస్తుందని, అన్నారు. ఆయుర్వేద డాక్టర్‌కు ఆంగ బలమా, ఆర్థిక బలమా, రాజకీయ బలమా, ఏమి చూసి వారి పై అధికారులు చర్యలు తీసుకోవడంలేదో మాకు తెలియాలంటున్నారు. వాతవరణం కాలుష్యమై మా పిల్లల ప్రాణాలకు ప్రమాదం జరిగితే దానికి పంచాయితి, నాయకులు, ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాలని అన్నారు, అధికారులు చర్యలు తీసుకోకుంటే గ్రామస్థులము, గ్రామము విడిచి వెళ్తామని, అంటున్నారు, లేదంటే ఆయుర్వేద ఆసుపత్రిని ఊరికి దూరంగా ఇంకా ఎక్కడైనా పెట్టుకోవాలని, మా గ్రామం నుండి తీసివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఆ దారిగుండా నిత్యం ప్రయాణికులకు ఆసుపత్రికి వచ్చే కార్లను రోడ్డు పై ఆపి ప్రయాణాలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుందని అంటున్నారు, అధికారులు సంజీవని ప్రకృతి ఆయుర్వేద ఆసుపత్రి పై చర్యలు తీసుకోకపోతే మా పిల్లకు, మాకు ఏమి జరిగినా సంబంధిత అధికారుల ఇంటి ముందు శవాలుగా మారుతామని గోడును వెల్లబోసుకుంటున్నారు. ఊరు వల్లకాడు కాకముందే వార్త పత్రిక ద్వార అధికారులకు నాయకులకు బాధను తెలుపుతున్నామని, అంటున్నారు.

# ఘనంగా ఉగాది పండుగ సంబరాలు

## -కిటకిటలాడిన ఆలయాలు...షడ్రుచులతో ప్రజలు



కొడంగల్ శ్రీవారి ఆలయంలో పంచాంగ శ్రవణం వినిపిస్తున్న శ్రీనివాసాచార్యులు



కొడంగల్‌లో చితారుపెరుమాళ్ళ ఆలయ సమీపంలో ఊయ్యాల అడుతున్న యువకులు



మంబాపూర్‌లో పంచాంగ శ్రవణాన్ని వినిపిస్తున్న సిద్దిలింగయ్య స్వామి



పూడూరు మండలం ఎన్కెపల్లి గ్రామంలో పంచాంగ శ్రవనాన్ని వింటున్న గ్రామస్తులు

**కొడంగల్‌లో**

**కొడంగల్, మార్చి 22ప్రభాతవార్త :** తెలుగు మాసం శ్రీ శోభకృతునామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణం, శడ్రుచుల సమ్మేళనంతో నూతన సంవత్సరానికి ప్రజలు ఆహ్వానం పలికారు. ప్రజలు బుధవారం తెల్లవారుజామున స్నానాలు ఆచరించి తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఏడాది పాటు తమను చల్లగా చూడాలని భగవంతుడిని వేడుకున్నారు. ఇళ్ళ ముందు చిగురించిన మామిడి తోరణాలతో అలంకరించి తీపి వంటకాలతో గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించారు. షడ్రుచులైన మామిడి, బెల్లం, వేపపువ్వు, చింతపండు తదితర వస్తువుల కలియికతో తయారు చేసిన షడ్రులచులను ప్రజలకు పంచిపెడుతు ఆనందోత్సవాల మద్య పండుగను జరుపుకున్నారు. ఉగాది బ్రమ్మోత్సవాలను పురస్కరించుకొని స్దానిక శ్రీమహాలక్ష్మి వెంకటేశ్వరసా మి ఆలయంలో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో పురోహితులు ధరూరీ శ్రీనివాసాచార్యులు పంచాంగాన్ని చదివి వినిపించారు. చితారుపెరుమాళ్ళ ఆంజనేయస్వామి ఆలయంలో యువకులు, మహిళలు, చిన్నారులు ఊయ్యాలలుగుతు సంబరాలను జరుపుకున్నారు. తెలుగు నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలు, ప్రజల సుఖసంతోషాలపై పలు వివరాలను పురోహితులు వివరించారు. ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళలు పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు.

**కొడంగల్ మండల పరిధిలో:**
తెలుగు నూతన సంవత్సరం ఉగాది సందర్బంగా మండల పరిధిలోని హస్నాబాద్, రుద్రారం, పెద్దనందిగామ, అంగడిరైచూర్, పర్సా పూర్, అప్పాయిపల్లి, రావులపల్లి తదితర గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలతో ప్రజలు ఆనందోత్సవాల మద్య జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఆయా గ్రామాల్లో పురోహితులు నిర్వహించిన పంచాంగ శ్రవణంలో ప్రజలకు అంతా మంచి జరుగుతుందని వివరించారు. గ్రామాల్లో మహిళలు, యువకులు, చిన్నారులు ఊయ్యాల ఊగుతు, తాడులాగే పోటీలతో ఆకట్టుకున్నారు.

**పెద్దేముల్ మండలంలో**

**పెద్దేముల్, మార్చి 22, ప్రభాతవార్త:** ప్రస్తుత శోభకృత్ నామ సంవత్సరములో పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని పంచాంగ సంకలన కర్త, తెలుగు ఉపన్యాసకులు మడపతి సిద్దిలింగయ్య స్వామి అన్నారు. బుదవారం ఉగాది పండుగను పురస్కరించుకొని పెద్దేముల్ మండలం మంబాపూర్‌లోని శ్రీఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో ఆయన పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. ఈ సందర్బంగా సిద్దిలింగయ్య స్వామి మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరములో వర్షాలు పుష్కలంగా ఉంటాయని, తద్వారా పాడిపంటలు సమృద్ధిగా పండి ధన, ధాన్యాలకు కొరత ఉండదని అన్నారు. నల్ల రేగడి భూములలో అధిక దిగుబడులు వస్తాయని, అన్ని రకాల పంటలు పండుతాయని అన్నారు. నూనె ఉత్పత్తులు పెరిగిన ధరలు కూడా పెరుగుతాయని అన్నారు. స్త్రీలు గౌరవ ప్రదంగా ఎక్కువగా వార్తలలో నిలుస్తారని అన్నారు. గ్రామాలలో, పట్టణాలలో శుభకార్యాలు అత్యదిక సంఖ్యలో జరుగుతాయని అన్నారు. మూడు తూముల వర్షాలు, నాలుగు తూముల గాలులతో 70 శాతము పంటలు పండుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్. నారాయన్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాధక్రిష్ణరెడ్డి, ముదిని రాములు, గ్రామస్థులు టి.వీరన్న, తాండ్ర అనిల్‌కుమార్, మంతటి బుగ్గయ్య, ద్యావరి వీరారెడ్డి, టి.విజయ్‌కుమార్, బల్ల మల్లయ్య, టి.రాములు, సి.నర్సిములు, అంజి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాలలోని దేవాలయాలలో పూజలు నిర్వహించారు. కొత్త బట్టలు ధరించి పిండివంటలు ఆరగించారు. పచ్చడి సేవిస్తు ఒకరికొకరు పండుగ శుభకాంక్షలు తెలుపుకుంటు పంచాంగ శ్రవణాన్ని ఆలకించారు.
పూడూరు మండలంలో ఘనంగా ఉగాది పర్వదినం

**పూడూరు మండలంలో**

**పూడూరు, మార్చి 22, ప్రభాతవార్త :** పూడూరు మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. తెలుగు ప్రజలకు ఉగాది పండగతో నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలు తమ గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తమ ఇళ్లలో పూజలు చేసి వగరు, పులుపు, తీపితో కూడిన (పానియం) పచ్చడిని తయారు చేసి త్రాగారు. ఉదయాన్నే లేచి ఇళ్లను శుభ్రపరిచి రకరకాల పిండివంటలతో తయారు చేసిన భోజనాలను ఆరగించారు. సాయంత్రం సమయంలో శ్రీ శోభకృత్ నామ సంవత్సరం పంచాంగ శ్రవణాలను ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో వేదపండితులు వినిపించగా ప్రజలు భారీఎత్తున పాల్గొని పంచాంగాన్ని శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్న ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మార్వాడి యువమంచ్ ఆధ్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంచ్ ప్రతినిధులు.

**తాండూరు, మార్చి 22, ప్రభాతవార్త :**
మార్వాడి యువమంచ్ తాండూరు శాఖ ఆధ్వర్యంలో ప్రతి యేడాది వలే వేసవిని దృష్టిలో ఉంచుకొని పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. తాండూరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సమాజం అధ్యక్షులు రమేష్‌చంద్ర సారడా, ఓంప్రకాష్ సోమాని ప్రారంభించారు. చలివేంద్ర దాతలు రమేష్‌చంద్ర బూబ్, మధు సోని. అదేవిదంగా పట్టణంలోని ఇందిరాచౌక్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తాండూరు పట్టణ సిఐ రాజేందర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. చలివేంద్ర దాతలు కైలాష్ సారడా, మధుసూధన్ సారడా పాల్గొన్నారు. అదేవిధంగా మూడవ చలివేంద్రాన్ని రాజస్థాని నవయువ సంఘం అధ్యక్షులు మన్‌మోహన్ సారడా, రాజస్థాని మహిళా సంఘం అధ్యక్షురాలు పద్మాసోని ప్రారంభించారు. ఈ సందర్భంగా వేసవి కాలంగా పాదచారుల దాహార్తిని తీర్చేందుకు మార్వాడి యువమంచ్ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంచ్ అధ్యక్షులు బ్రిజ్ మోహన్ బూబ్, కార్యదర్శి కిషన్ రాఠి, కోశాధికారి అరున్ సారడా, దినేష్ పర్తాని, అనిల్ సారడా, కుంజ్‌బిహారిసోని, సన్ని అగ్రవాల్, దీపక్ గగరాణి, కరన్‌జైన్, సమాజం పెద్దలు, మంచ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలి



నూతన హనుమాన్ దేవాలయం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్

**షాబాద్, మార్చి 22, ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలని పెదవేడు సర్పంచ్ గౌండ్ల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బుధవారం పెదవేడు గ్రామపంచాయతీ అనుబంద గ్రామమైన పెదవేడు తాండలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తాండలో హనుమాన్ దేవాలయం లేన్నందున వారి చిరకాల కోరిక మేరకు హనుమాన్ దేవాలయం నిర్మిస్తున్నామన్నారు. దేవాలయం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, వార్డు సభ్యులు కిషన్‌నాయక్, గ్రామస్థులు నర్సింలుగౌడ్, రఘుపతిగౌడ్, ఆశోక్‌కుమార్, యాదయ్య, వెంకటయ్యనాయక్, దుస్తుర్‌నాయక్, నర్సింలు నాయక్, రాజునాయక్, రాములునాయక్, గోపాల్‌నాయక్ ఉన్నారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి




సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ బోకుల లింగం, ఎన్ఎస్ఎస్ స్పెషల్ అధికారి నారాయణ

**షాబాద్, మార్చి 22, ప్రభాతవార్త :**
విద్యార్థులు ఉన్నత చదువులు చదివి అత్యున్నత స్థానానికి ఎదగాలని దామర్లపల్లి సర్పంచ్ బోకుల లింగం, ఎన్.ఎస్.ఎస్ స్పెషల్ క్యాంప్ అధికారి నారాయణలు తెలిపారు. బాబు జగ్జీవన్‌రాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నారాయణగూడ విద్యార్థులు బుధవారం షాబాద్ మండల పరిధిలోని దామర్లపల్లి గ్రామంలో ఎన్.ఎస్.ఎస్ స్పెషల్ క్యాంపు నిర్వహించారు. విద్యను మధ్యలో నిలిపివేయకుండా ఉండేందుకు డిగ్రీ కళాశాల 50మంది విద్యార్థులు ఈకార్యక్రమాన్ని వారం రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్య ప్రాముఖ్యతను తెలుపుతూ ఉన్నత విద్యనభ్యసించాలన్నారు. కరోనా సమయంలోని పరిస్థితులు ప్రస్తుత సామాజిక పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థులను సమాజంలో మమ్మేకం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయానికి రూ.4లక్షల విరాళం



అయ్యప్ప దేవాలయానికి విరాళం అందజేస్తున్న దాతలు

**శంకర్‌పల్లి, మార్చి 22, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లిలోని అయ్యప్ప స్వామి దేవాలయానికి హుండీ లాకర్‌కు సుమారు రూ. 4లక్షలు విరాళాన్ని శంకర్‌పల్లికి చెందిన కాశెట్టి చంద్రమోహన్ అయ్యప్పస్వామి సేవా సమితి సభ్యులకు అందజేశారు. అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధికి దాతలు సహకారం మరువలేనిదన్నారు. ఈకార్యక్రమంలో సాత ఆత్మలింగం, సాత ప్రవీణ్‌కుమార్, జూలకంటి పాండురంగారెడ్డి, దండు మోహన్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## భక్తితోనే సుఖశాంతులు మైసమ్మ అమ్మవారికి క్షీరాభిషేకం



అమ్మవారికి క్షీరాభిషేకం చేస్తున్న మాదారం శ్రీరాములుగౌడ్ కుటుంబ సభ్యులు

**కడ్తాల్, మార్చి 22 ప్రభాతవార్త :**
నేటి సమాజంలో ప్రతి ఒక్కరు యాంత్రిక జీవితానికి అలవాటుపడి దైవ మార్గానికి దూరమవుతున్నారని ప్రతి ఒక్కరూ దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో సమాజంలో సుఖశాంతులు విరజిల్లుతాయని మాదారం శ్రీరామ్‌గౌడ్ అన్నారు. కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ ఆలయంలో బుధవారం ఉగాది పండగ ఉత్సవాలను పురస్కరించుకుని మాదారం శ్రీరాములుగౌడ్ కుటుంబ సభ్యులు పంచామృతాలను తీసుకువచ్చి అమ్మవారికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఉగాది పండగ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు ఛైర్మన్ సిరోలి పంతునాయక్, సర్పంచ్‌లు తులసిరామ్‌నాయక్, గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ, సింగిల్‌విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, ప్రధాన అర్చకులు మాదారం యాదగిరి, గణేష్‌గౌడ్, అశోక్, నరెందర్‌రెడ్డి, మహేష్, రాజేష్‌గౌడ్, మాలె మల్లేష్‌గౌడ్, రాందాస్, లక్ష్మినారాయణగౌడ్, రామస్వామిగౌడ్, శివ, కళ్యాణ్, విజయ్, మహేష్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలో పాల్గొన్న వంశీచంద్‌రెడ్డి కుటుంబ సభ్యులు

**కడ్తాల్, మార్చి 22 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం మక్తమాదారం గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఉగాది పండగను పురస్కరించుకుని ఆమన్‌గల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ కుటుంబ సభ్యులు నిర్వహించిన ప్రత్యేక పూజలో ఏఐసిసి కార్యదర్శి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యులు, అర్చకులు వంశీచంద్‌రెడ్డిని శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి బిక్యనాయక్, మండల పార్టీ అధ్యక్షులు బిచ్చనాయక్, రవిచెడ్ సర్పంచ్ భారతమ్మ విఠరయ్యగౌడ్, చేగూర్ వెంకటేష్, బాలాజ్, మల్లేష్, కృష్ణ, రాఘవేందర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి

## ఉగాది పచ్చడిని పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, మార్చి22 ప్రభాతవార్త:**
తెలుగు వారి మొదటి పండుగ ఉగాది పర్వదినం పురస్కరించుకొని పటాన్‌చెరు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంగా ప్రజలకు, ప్రయాణికులకకు ఉగాది పచ్చడిని అందించి, పండు శుభాకాంక్షలు తెలిపారు. నిరుపేద ప్రజలతో పాటు ప్రయాణికుల కోసం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పచ్చడి పంపిణీ కార్యక్రమం చేయడం పట్ల నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, పద్మాశాలి సంఘం అధ్యక్షులు సీతా వైద్యం కిషోర్, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి శైలజ

**మునిపల్లి, మార్చి 22, ప్రభాతవార్త :** షడ్రుచుల పచ్చడి సేవిస్తూ కుటుంబమంతా ఆనందంగా గడిపే పండుగ ఉగాది అని ఇది కొత్త సంవత్స రంలో వచ్చే మొదటి పండుగ అని మునిపల్లి మండలాధ్యక్షురాలు గౌడి గామా శైలజ శివకుమార్,బిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శశికుమార్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలం దరికీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరంలో వర్షాలు బాగా పడి పంటలు భాగా పండాలని రైతుల జీవితాల్లో సౌభాగ్యాల కాంతి నిండాలని వారు అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడికి పితృయోగం

**-బసంత్‌పూర్‌లో కన్నీటి వీడ్కోలు**

**న్యాల్‌కల్, మార్చి 22, ప్రభాతవార్త:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డికి బుధవారం పితృవియోగం కలిగింది. కాంగ్రెస్ పార్టీ వృద్ధ నాయకులు బిరేదార్ పెంటారెడ్డి (75) బుధవారం స్వగ్రామంలో తిరిగిరాని లోకాలకు చేరిపోయారు.పెంటారెడ్డి కానరానిలోకాలకు చేరిపోయినట్లు తెలుసుకున్న మండల, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బసంత్‌పూర్ గ్రామానికి చేరుకుని పెంటారెడ్డి పార్థీవ దేహానికి నివాళులు అర్పించి శ్రీనివాస్‌రెడ్డి కటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. గ్రామంలోని శ్రీనివాస్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో జరిగిన అంతక్రీయల్లో టిపిసిసి సభ్యులు వై నరోత్తం, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండంగారి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపిపి అధ్యక్షులు విలాస్‌రెడ్డి, డిసిసి ఉపా ధ్యక్షులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు శివాజీపాటిల్, జహీరాబాద్ ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్‌రావు పాటిల్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పెంటారెడ్డికి కన్నీటి వీడ్కోలు పలికారు.

## ప్రారంభమైన వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాలు



సికింద్లాపూర్‌లోని దేవాలయం

**హత్నూర మార్చి 22,ప్రభాతవార్త:**
హత్నూర మండలం సికింద్లాపూర్ గ్రామంలోని వెంకటేశ్వర్ దేవాలయం స్వామీ కళ్యానోత్సవం ఉత్సవాలు బుదవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు జరిగిన జాతర ఉత్సవాలలో బండ్ల ఊరేగింపు నిర్వహించారు. గురువరాం రెండవ రోజు కళ్యాణోత్సవం, పాచిబండ్ల ఉరేగింపు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా స్థానిక శాసనస భ్యులు మదన్‌రెడ్డి, రాష్ట్రమహిళా కమీషన్ చైర్మేన్ వి.సునితాలక్ష్మారెడ్డిలు హాజరవుతారని అన్నారు. మండలంలో ప్రసిద్ధిచెందిన దేవాలయం ఉత్సవాలు ప్రతియేటా ఉగాదినాడు ఘనంగా ప్రారంభమవుతాయి.

## హత్నూరలో చలివేంద్రం ప్రారంభం

**హత్నూర మార్చి 22,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన హత్నూరలో బుదవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు.పిబిఆర్ బాదే పద్మబాయ్, బాలకృష్ణరావు సొసైటి అధ్యర్యంలో స్థానిక బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రంను సర్పంచ్ వీరస్వామీగౌడ్ ప్రారంభించారు.కార్యక్రమంల సొసైటి అధ్యక్షులు అజయ్‌మారుతీరావు, మాజీ సర్పంచ్ ఆకుల కిష్టయ్య, నాయకులు గుండ రాములు, నాగప్రభుగౌడ్,నవీన్,యాదగిరి, మల్లేశం, మొగులయ్య, లక్ష్మయ్య,వల్లిగారి నర్సింలు,నరేందర్,రామారాజు తదితరులు పాల్గోన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎంపిపి ఆర్థిక సహాయం

**మర్కుక్, మార్చి 22 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన వడ్ల సత్తమ్మ బుధవారం మృతిచెందింది. విషయం తెలు సుకున్న ఎంపిపి పాండుగౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులకు రూ.5వేల ఆర్థికసహాయాన్ని అందజేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

## బిఆర్‌ఎస్ పార్టీ చేరికల కమిటీ మండల ఇన్‌చార్జిల నియామకం

**బెజ్జంకి, మార్చి 22, ప్రభాతవార్త :** బిఆర్‌ఎస్ పార్టీ చేరికల కమిటీ మండల ఇన్‌చార్జీలుగా ఆ పార్టీ సీనియర్ నాయకులు గూడెం గ్రామానికి చెందిన చింతకింద శ్రీనివాస్‌గుప్తా, తోటపల్లి గ్రామానికి చెందిన బోయినపల్లి శ్రీనివాస్‌రావులను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అదేశాల మేరకు నియ మించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి తెలిపారు.



## నేత్ర పర్వంగా శ్రీరాయగిరి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**కౌడిపల్లి మార్చి 22 ప్రభాతవార్త**
ఉగాది పర్యదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఆయా గ్రామాల్లో గ్రామదేవతలకు బండ్ల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వెల్మకన్నలో శ్రీరాయగిరి వెంకటేశ్వ రస్వామి బ్రహ్మోత్సవాలు, కూకట్పల్లి బట్టమ్మ ఆలయం అంతా రం పెద్దమ్మతల్లి ముట్రాజ్ పల్లి పోచమ్మ తల్లి గ్రామాలలో ఉగాధి పర్యదినాన్ని పురస్కరించుకుని అంగరంగ వైభవంగా సాగింది. ఈ బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి తదితరులు హాజరయా ్యరు.





శ్రీ సంగమేశ్వర మందిరంలో పంచాగ శ్రాణం చేస్తున్న దృశ్యం



పంచాంగ శ్రవణం దృశ్యం



పంచాగ శ్రావణం వినిపిస్తున్న గిరిష్‌జ్యోషి దృశ్యం



న్యాల్‌కల్ రామలింగేశ్వర ఆలయంలో పంచాగ శ్రావణం చేస్తున్న దృశ్యం

# ఘనంగా ఉగాది పండుగ

## ఆలయాల్లో ప్రముఖులు ప్రత్యేక పూజలు
## పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ప్రజలు




పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, మార్చి22 ప్రభాతవార్త:**
శోభాకృత నామ సంవత్సరం ప్రజల జీవితాల్లో నూతన కాంతి వెలుగులు నింపాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అభిలాషించారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలోని చైతన్యనగర్ హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు రాశి ఫలాలలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, స్థానిక కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పోరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, మాజీ సర్పంచి దేవేందర్‌రాజు, పట్టణ పుర ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

### సంగమేశ్వర ఆలంయలో..

**సదాశివపేట, మార్చి 22, ప్రభాతవార్త:** తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని బుధవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి ఆలయాలకు చేరుకుని దైవదర్శనం చేసుకున్నారు. పట్టణంలోని శ్రీ సంగమేశ్వర మందిరంలో ఆలయ అర్చకులు బిఎన్ శంకర్‌రావు ఆధ్వర్యంలో పంచాగ శ్రావణం చేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు వారి వారి రాశులను అనుసరించి రాబోయే రాజుల్లో కలిగే ప్రయోజనాలపై వివరించారు. అంతకు ముందు ఆలయానికి చేరుకున్న భక్తులకు ఉగాది పచ్చడిని వితరణ చేశారు. కార్యక్రమంలో జి మోహన్‌రావుఉ, బిఎన్ నారాయణరావుఉ, మారేపల్లి శివకుమార్ చిన్న, మునిగి వెంకటేశం, విజయ్‌కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు శంకర్‌రావును భజన మండలి బాధ్యులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

### అల్లాదుర్గంలో..

**అల్లాదుర్గం, మార్చి22 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన అల్లాదుర్గంతో పాటు మండలంలోని గడి పెద్దాపూర్, ముస్లాపూర్, సాయిదంపల్లి, చిల్వేర్, బహిరన్‌దిబ్బ తదితర గ్రామాల్లో బుధవారం ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట్లో తీపి వంటలు చేసుకొని ఆరగించారు. అల్లాదుర్గంలోని భక్త మార్కండేయ దేవాలయంలో వేద పండితులు నారాయణచారి సాయంత్రం పంచాంగ శ్రవణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ తమ రాశుల ప్రభావాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి అంజి యాదవ్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కాల రాముడు తదితరులు పాల్గొన్నారు. నూతన సంవత్సరంలో పాడి పంటల గురించి వేద పండితులు నారాయణచారి వివరించారు. పంచాంగ శ్రవణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### న్యాల్‌కల్ మండలంలో..

**న్యాల్‌కల్, మార్చి 22, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ప్రజలు తెలుగు నూతన సంవత్సరం (శోభకృత్‌సంవత్సరం) ఉగాది పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి గ్రామాల్లోని ఆలయాలతో పాటు మండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని శ్రీ సద్దివినాయక, హద్నూర్ గ్రామ శివారులోని శ్రీ వరసిద్దివినాయక, రాఘవాపూర్ గ్రామ శివారులోని శ్రీ పంచవటి క్షేత్రం, మల్లి గ్రామ శివారులోని శ్రీ నవనాథ్‌సిద్దేశ్వర ఆలయాలకు భక్తులు చేరుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రేజింతల్ సిద్ది వినాయక ఆలయంలో ప్రతి సంవత్సరంలా ఆలయానికి చేరుకున్న భక్తులకు ఉగది పచ్చడిని, ప్రసాదాన్ని అందచేశారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని శ్రీ రామలింగేశ్వర, హద్నూర్ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయాల్లో పంచాగ శ్రావణం వినిపించారు. న్యాల్‌కల్‌లో బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు గిరిష్‌రావు జ్యోషి ప్రజల రాశులకు అనుగుణంగా ప్రవచనాలు చేశారు.

### జహీరాబాద్‌లో..

**జహీరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** తెలుగు నూతన సంవత్సరం శోభకృత్ నామ సంవత్సరం (ఉగాది పండగ)ను జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఉదయం నూతన వస్త్రాలు ధరించి ఆలయాలకు చేరుకుని దైవదర్శనం చేసుకున్నారు. ఆలయాల్లో అందచేసిన ఉగాది పచ్చడిని స్వీకరించారు. ఆలయాల్లో సాయంత్రం పంచాగ శ్రాణవం చేశారు. వికాస తరంగణి ఆధ్వర్యంలో పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ పార్కులో ఉగాది పంచాంగ శ్రవణం., కవి సమ్మేళనం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రజలు పురోహితులు గిరిష్‌జ్యోషి పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. శతావధాని డాక్టర్ ములుగు అంజయ్య కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బేరి సునీత రామ్మోహన్‌రెడ్డి ప్రధాన వక్తగా పలు విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వికాస తరంగణి అధ్యక్షులు అల్లాడి వీరేశం గుప్తా, గౌరవ అధ్యక్షులు సాయిరెడ్డి విఠల్‌రెడ్డి, సభ్యులు ఉమామహేశ్వరరావు, బెజిగం సంధ్య, చిట్కూరి శ్రీవాణి, విజయలక్ష్మి, డాక్టర్ సౌమ్య కృష్ణారెడ్డి, పి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పాండురంగ ఆలయం లో నిర్వహించిన పంచాంగ శ్రవణం వేడుకల్లో వెంకట జోషి పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజుగం రాజ్‌గో పాల్, ప్రధాన కార్యదర్శి నామ రవి కిరణ్, కోశాధికారి అల్లాడి కృష్ణ పాల్గొన్నారు.



పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొన్న ఆకుల రజితవెంకన్న

## ప్రజల సహకారంతోనే హుస్నాబాద్ అభివృద్ధి

**మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకట్**

**హుస్నాబాద్, మార్చి 22, ప్రభాతవార్త :** ప్రజల సహకారంతో ప్రభుత్వ అండదండలతో హుస్నాబాద్ పట్టణం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. బుధవారం ఉగాది పర్వదినం సందర్భంగా హుస్నాబాద్‌లోని శ్రీమరకత లింగేశ్వరస్వామి ఆలయంలో పంచాంగశ్రవణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌ల ప్రోత్సహంతో అభివ ృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని ఇందులో భాగంగానే స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో రెండుమార్లు అవార్డులు రావడం జరిగిందని పేర్కొ న్నారు. అలాగే శ్రీరేణుకా ఎల్లమ్మ చెరువు అభివృద్ధికి పర్యాటశాఖ రూ. మూడున్నర కోట్లు కేటాయించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ చిత్తారి పద్మరవీందర్, జనగామ రత్నమాలరవీందర్‌రావు, వాల సుప్రజనవీన్‌రావు, భూక్య సరోజన, గోవిందు రవి, బొజ్యు హరీష్, దొడ్డి శ్రీనివాస్, వల్లపు రాజు, అయిలేని శంకర్‌రెడ్డి, పున్న లావణ్యసది, పెరుక భాగ్యరెడ్డి, బొల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు,

**నాగారం రహదారిలోని...**
హుస్నాబాద్‌లోని నాగారం రహదారిలోని మంజులక్క యువసేన కార్యాలయంలో బుధవారం ఉగాది వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏగూర రవీందర్‌రెడ్డి, సూదుల నురేష్, శ్రీధర్‌రెడ్డి, వంశీ, పొన్నాల అశోక్, శ్రవణ్‌రెడ్డి, సాయికుమార్, శ్రీకాంత్, వాసు, శేఖర్, జాల సాయి పాల్గొన్నారు.

## కౌడిపల్లిలో ఘనంగా పంచాంగ శ్రవణం



పంచాంగ శ్రవణం వింటున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, గ్రామస్తులు

**కౌడిపల్లి, మార్చి 22, ప్రభాతవార్త :** శ్రీశోభకృత నామ సంవత్సరం పురస్కరించుకుని ఉగాది తెలుగు నూతనసంవత్సరం సందర్భంగా కౌడిపల్లి లో నూతనంగా నిర్మించిన శ్రీశివపంచాయతన దాసాంజనేయ ఆలయంలో పురోహితలు కోలాచల రాజేశ్వరిశర్మ కోలాచల సృజన్‌శర్మ చేతుల మీదుగా ఆంజనేయ స్వామికి చెందిన అలంకరణ నిర్వహించి అనంతరం షడ్రుచుల పచ్చడిని తయారుచేసి గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హాజరై పంచాంగ శ్రవణాన్ని ఆలకించారు. ఈ సంవ త్సరం శోభకృతనామ సంవత్సరం సందర్భంగా కౌడిపల్లి మండలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో ఉంటుందని పురోహితులు తెలి పారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు రెడ్డి, టిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్‌గుప్తా, చిలుముల నరసింహా రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు సారా రామగౌడ్ టిఆర్‌ఎస్‌యూత అధ్యక్షుడు చంద్రం కృష్ణగౌడ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



చిన్నశంకరంపేటలో బండ్లను ఊరెగిస్తున్న దృశ్యం

## ప్రారంబమైన ఉగాది ఉత్సవాలు

**చిన్నశంకరంపేట, మార్చి 22, ప్రభాతవార్త:** ఉగాది పర్వదినం సంద ర్భంగా చిన్నశంకరంపేటతోపాటు గజగట్లపల్లి, జంగరాయి తదితర గ్రామాల లో ఉగాది ఉత్సవాలు ప్రారంబమయ్యాయి. గజగట్లపల్లిలో నాలుగు రోజుల పాటు నిర్వహించే వెంకటేశ్వరాలయం ఉత్సవాలలో భాగంగా బుధవారం అలంకరించిన గుమ్మటాల బండ్లు ఉరేగించారు. మడూరు,శాలిపేట, చెన్నాయిపల్లి, గవ్వలపల్లి తదితర గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో హజరై మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే చిన్నశంకరంపేట పట్టణంలో అమ్మవారి ఆలయం, పద్మనాభస్వామి గుట్ట చుట్టూ బండ్లు ఊరేగించారు.

## మెదక్ పట్టణంలో వైభవంగా ఉగాది వేడుకలు

**మెదక్, మార్చి 22 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలో బుధవారం ఉగాది ఉత్సవాలు వైభవంగా జరిగాయి. కోదండ రామాలయంలో రంగాచారి, కృష్ణ మూర్తిశర్మ, భాష్యం మధుసూదనచారిలు పంచాంగ శ్రవణం నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి అంద చేశారు. పట్టణంలోని వేద పండితులు వైద్య శ్రీనివాస్‌శర్మ వివిధ మాధ్య మాలద్వారా పంచాంగ శ్రవణంలో అన్ని రాశుల ఆదాయ వ్యయాల గురించి తెలియజేశారు. అయ్యప్పస్వామి ఆలయంలో వైద్యరాజుపంతులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**మర్కుక్‌లో...**



మర్కుక్‌లో పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్న దృశ్యం

**మర్కుక్, మార్చి 22 (ప్రభాతవార్త):** మండలంలో ఉగాది పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని పలు దేవాలయాల్లో తెలుగు సంవత్సరాది నూతన పంచాంగ శ్రవణం చేపట్టారు. మర్కుక్‌లోని దేవాలయంలో సర్పంచ్ భాస్కర్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అర్చకులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ నూతన సంవత్సరంలో జరగబోయే వాటి గురించి తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ విద్యాధరి క్షేత్రంలో విశేష పూజలు

**వర్గల్, మార్చి 22 (ప్రభాతవార్త):** శ్రీ విద్యాసరస్వతీ అమ్మవారికి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం విశేష పూజలు నిర్వహించడం జరిగిందని ఆలయ వ్యవస్థాపకులు యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి అలంకరణ చేశారు. అనంతరం ఉగాది పండుగ సందర్భంగా అమ్మవారికి ఉగాది పచ్చడిని సమర్పించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదాన్ని అందజేశారు.



భగళాముఖి శక్తిపీఠంలో పూజలు నిర్వహిస్తున్న నీలం మధు

## భగళాముఖి శక్తిపీఠంలో నీలం మధు ప్రత్యేక పూజలు

**శివ్వంపేట, మార్చి 22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నెలకొల్పిన శ్రీభగళాముఖి దేవాలయం (శక్తిపీఠం)ను బీఆర్‌ఎస్‌పార్టీ రాష్ట్ర నేత, పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామ సర్పంచి నీలం మధు బుధవారం సందర్శించారు. ఉగాది పర్వదినం రోజున అమ్మవారిని దర్శించుకొని మొక్కుల తీర్చుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని నీలం మధు మీడియాతో మాట్లాడుతూ అన్నారు. అనంతరం జెడ్పీటీసీ మహేష్‌గుప్త నివాసానికి వెళ్లి ఆయన తండ్రి రాష్ట్రనాయకులు పబ్బా రమేష్‌గుప్తతో కొద్దిసేపు ముచ్చటిం చారు. అంతకుముందు ఉదయాన్నే చాకరిమెట్లలోని శ్రీసహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, ఈవో సార శ్రీనివాస్‌లు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు దేవదత్తుశర్మ, ప్రముఖ వేద పండితులు శాస్త్రుల వామనశర్మ, అర్చకులు, సర్పంచులు పత్రాల శ్రీనివాస్‌గౌడ్, బాలమణి నరేందర్, ఉప సర్పంచి పద్మ వెంకటేష్, సీనియర్ జర్నలిస్టు ఇసుగారి మల్లేష్ పాల్గొన్నారు.

## వికలాంగుడికి వాకర్ బహూకరణ

**శివ్వంపేట, మార్చి 22 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు స్వర్గీయ వి. లింగోజి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు డాక్టర్ వి. సుబ్రమణ్యం మనోహరాబాద్ మండలం పోతారం గ్రామానికి చెందిన వికలాంగుడైన కుమ్మరి శ్రీనివాస్‌కు ఉచితంగా వాకర్ బహుకరించడం జరిగింది. మునుముందు కూడా తన తండ్రి జ్ఞాపకార్థం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని లయన్స్ క్లబ్ ఆఫ్ బాలానగర్ ఎలైట్ ప్రెసిడెంట్ డాక్టర్ సుబ్రమణ్యం ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

## ఉమ్మడి మండల వ్యాప్తంగా ఉగాది వేడుకలు



పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దుర్తి, మార్చి 22 ప్రభాతవార్త:** ఉమ్మడి వెల్దుర్తి మండల వ్యాప్తంగా బుధవారం ఉగాది పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉగాది పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, తీపి, చేదు, వగరు, పులుపు, కారం కలిపిన పచ్చడిని సేవించారు. సంవత్సరం పొడవునా ఎదురయ్యే మంచి చెడులు, కస్టా సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందే శాన్ని ఉగాది పచ్చడి తెలియస్తుందన్నారు. మండలంలోని అందుగులపల్లి, మాసాయిపేట, వెల్దుర్తి గ్రామాల్లో పురోహితులు పంచాంగ శ్రవణం నిర్వ హించారు. ఈ సందర్భంగా రాశి ఫలాలు, గ్రహస్థితులు, కొత్త సంవత్సరం లో వర్షాలు, ఆదాయం తదితర విషయాలను పురోహితులు తెలిపారు. ఈ సంవత్సరం వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నట్లు పురోహితులు తెలిపారు. మండలంలోని ఆలయాల వద్ద ప్రజలు ఒడి బియ్యం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలోని కుడి చెరువు వద్ద వెలసిన శ్రీ నల్లపోచమ్మకు గ్రామంలోని గంగపుత్రులు చలువ పందిరితో బోనాలు ఊరేగింపు నిర్వహించారు.